# కడుపులో పెట్టుకొని గెలిపించండి

- భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు..
- తెల్లం వెంకట్రావుని గెలిపించుకోవడంతోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు
- ప్రతిపక్ష పార్టీ నాయకులు ఊహించని మెజార్టీతో గెలవబోతున్నారు
- ఎమ్మెల్సీ, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్..
- చర్ల మండలంలో వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరిక..
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన తాతా మధు, తెల్లం వెంకట్రావ్

## నా కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటా





**శామ్, అక్టోబర్07(కెరటం ప్రతినిధి)**

నేడు భద్రాచలం పర్యటన భాగంగా చర్ల మండల పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావుతో కలిసి ఎమ్మెల్సీ భద్రాచలం ఎన్నికల ఇంచార్జ తాతా మధుసూదన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ కెసిఆర్ తనని ఎన్నికల ఇన్చార్జిగా నియమించినట్లు తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం ప్రజల ఆలోచన మారిందని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిగా తేల్లం వెంకట్రావు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఊహించని మెజార్టీతో గెలవబోతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు జరిగిన ప్రతి మార్పును ప్రతి తెలంగాణ బిడ్డ క్షుణ్ణంగా పరిశీలించి బిఆర్ఎస్ పార్టీకి అను కూలంగా ఓటర్లు తమ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు. అందుకే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీకి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పట్టంకట్టి హ్యాట్రిక్ విజ యాన్ని అందించబోతున్నారని తెలిపారు. గత పాలకుల హయంలో తెలంగాణ బిడ్డలు జీవన ఉపాధి కొరకు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లే దుస్థితి ఉండేదని కానీ ప్రస్తుతం పట్టణ ప్రాంత ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లిన ప్రజలు సొంత గ్రామాలకు తరలివస్తున్న తీరును చూస్తున్నామని తెలిపారు. యావత్ దేశమే గర్వించదగ్గ పాలనను ముఖ్యమంత్రి కెసిఆర్ అందజేస్తు.. రాష్ట్రంలో ఎక్కడా కూడా నీళ్ల కష్టాలు, కరెంటు కష్టాలు లేవని తెలిపారు. తెలంగాణ వస్తే రాష్ట్రం చీకటి మయం అవుతుందని అసెంబ్లీ సాక్షిగా ఎదవ చేసిన వ్యక్తులే నేడు తెలంగాణ ప్రగతిని చూసి మురిసిపోతున్నారు అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ శాంతి భద్రత పాలనలో యువనేత కేటీఆర్ ఆకర్షణలతో ఐటి పెట్టుబడులు ప్రోత్సహించడంతో మన రాష్ట్రంలో ప్రస్తుతం 8 లక్షల ఉద్యోగాలు మన రాష్ట్ర బిడ్డలు పొందగలిగారని వారు తెలిపారు. వారంటీ గ్యారెంటీ అంటూ బోగస్ ప్రచారాలతో మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు 60 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని దేశాన్ని పాలించి నప్పుడు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ వెంకట్రావుని భద్రాచలం ప్రజలందరూ గెలిపిస్తే.. భద్రా చలం అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని జోష్యం చెప్పారు.

**కడుపులో పెట్టుకొని గెలిపించండి**

**కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటా: తేల్లం వెంకట్రావ్..**

భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో నియోజవర్గ ప్రజల ముందుకు వస్తున్న తనను నియోజవర్గ ప్రజలంతా కడుపులో పెట్టుకొని గెలిపించాలని, నియోజకవర్గ ఎమ్మెల్యేగా భద్రాచలం ప్రజలను తాను కళ్ళల్లో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో భద్రాచలం నియోజవర్గ ఏజెన్సీ ప్రాంతాలను సంపూర్ణంగా అభివృద్ధి పరచేందుకు ప్రభుత్వ నిధులతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి వల్లే రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం సాధ్యమైంది అన్నారు. అధికార పార్టీ అభ్యర్థి గెలవకపోవడంతోనే భద్రాచలం అభివృద్ధి సాధ్య పడటం లేదని తెలిపారు. పోడు భూములను ఆశలు చూపి ఎన్నో ఏళ్లగా గిరిజన ప్రజలను వాళ్ల పార్టీ సమావేశాలకు వాడుకున్నారని ఎద్దేవ చేశారు. ఇచ్చిన ఒక మాట ప్రకారం పోడు భూములకు పట్టాలు అందించి గిరిజన బిడ్డలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదుకున్నారు. మీ బిడ్డగా నన్ను గెలిపించండి ప్రజల ఆకాంక్ష మేరకు భద్రాచలం నియోజవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్, యువనేత కేటీఆర్ మరియు పార్టీ పెద్దల సహకారంతో అభివృద్ధికి భారీగా నిధులు తీసుకున్న వస్తా.. అని తేల్లం వెంకట్రావు తెలిపారు.

అనంతరం చర్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వివిధ నాయకులను ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్, అభ్యర్థి తెల్లం వెంకట్రావు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మీడియా సమావేశంలో చల్ల మండలం పార్టీ అధ్యక్షుడు, కార్యదర్శి, ముఖ్యమైన నాయకులు ఎంపీటీ సీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.








## ఘనంగా 'బుగాటి' సీజన్ లాంచ్ పార్టీ

**హైదరాబాద్, అక్టోబర్07(కెరటం ప్రతినిధి)**

ప్రఖ్యాత యూరోపియన్ ఫుట్‌వేర్ బ్రాండ్ 'బుగాటి' భారత్‌లో మొట్టమొదటి సీజన్ లాంచ్ పార్టీని నిర్వహించింది. హైదరాబాద్‌లో గల ఇనార్బిట్ మాల్‌లో శు క్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో సీజన్ లాంచ్ పార్టీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. బుగాటి షూస్ ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆస్టర్‌మ్యూల్లర్ సీఓఓ, రిటైల్ హెడ్ (భారతదేశం) సందీప్ బక్సీ మాట్లాడుతూ "హైదరాబాద్‌లో మా మొట్టమొదటి సీజన్ లాంచ్ పార్టీని నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. మా లక్ష్యం వినియోగదారుల వ్యక్తిత్వం, ప్రత్యేకత, అధునాతన ప్రతిబింబించేలా వస్తువులను అభివృద్ధి చేయడమన్నారు. ఈ ఆటం వింటర్ 23 కలెక్షన్ ఆ పని చేస్తుందన్నారు." హైటెక్ సిటీలోని ఇనార్బిట్ మాల్‌లోని బుగాటి స్టోర్ భారత్‌లో మూడో స్టోర్ అన్నారు. సుమారు వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉందన్నారు. పురుషులు, మహిళలు ఇద్దరికీ సరిపోయే స్టైలిష్ బూట్లు, ఆక్సెస్సోరీస్ కలవన్నారు. ఇది సంతోషకరమైన షాపింగ్ అనుభవానికి చిరునామాగా ఉంటుంద న్నారు. క్యాజువల్, అథ్లెజర్, స్పోర్ట్, ఫార్మల్ స్టయిల్స్లోఫుట్వేర్ లభిస్తుంది అన్నారు. ఈ పార్టీకి విచ్చేసిన అతిథులకు బుగాటి లేటెస్ట్ స్టైల్స్‌కు సంబంధించిన ప్రత్యేక ప్రివ్యూ అందించారు. ప్రసిద్ధ మ్యూజిక్ బ్యాండ్ అలైవ్ ఇండియా రాక్‌స్టార్స్ మనోహరమైన సంగీత ప్రదర్శన విచ్చేసిన అతిథులను ఆకట్టుకుంది. రుచికరమైన వంటకాలు అతిథుల మనస్సును దోచాయి.. యూరోపియన్ స్టైల్ యాంబియాన్స్ కట్టిపడేసింది. ఈ కార్యక్రమంలో ఉత్పల రెడ్డి, పల్లం రాజు, మమత రాజు, అనన్య సిమాలి, హీనా శ్రీవాస్తవ, జ్యోస్తాన అంగార, అర్మాన్ అలీ ఖాన్, త్రిషలా కామత్, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఫ్యాషన్ ఔత్సాహికులు, ఇన్‌ఫ్లుయెన్సర్‌లు పాల్గొన్నారు.